మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

24.11.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 215 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## భారత బౌలర్ల వైఫల్యం..
## సఫారీల భారీ స్కోరు



07



## ఏఐ దుర్వినియోగాన్ని
# అడ్డుకోవాలి

**గ్లోబల్ కాంపాక్ట్‌ను ఏర్పాటు చేయాలి..**

**జీ20 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు**

ప్రపంచవ్యాప్తంగా ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు గ్లోబల్ కాంపాక్ట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహాన్నెసబర్గ్‌లో జరుగుతున్న జీ20 సదస్సు మూడో సెషన్‌ను ఉద్దేశించి ఆదివారం ఆయన మాట్లాడారు.

4



# నిస్వార్థ సేవలకు సాయి ప్రతిరూపం

**ఆయన బోధనలతో కోట్ల మంది ప్రభావితం**

**ఇతరుల కోసం జీవించడమే నిజమైన ఆధ్యాత్మికత**

**బాబా వారసత్వాన్ని మాటల్లో కాకుండా సేవల్లో చూపాలి**

**శత జయంతి వేడుకల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పిలుపు**

శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు సత్యసాయిబాబా ప్రతిరూపమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఆయన బోధనలు.. 'అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు', 'ఎల్లప్పుడూ సాయపడు-ఎన్నిటికీ బాధించకు' వంటివి విశ్వవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.

4



## ప్రభుత్వ వ్యతిరేక
# తీర్పులు
## ఇవ్వక్కర్లేదు

అలా ఇస్తేనే స్వతంత్రంగా వ్యవహరించే జడ్జి అనుకుంటారనే భావన సరికాదు

కోర్టు ముందున్న పత్రాలు, ఆధారాల మేరకే తీర్పులు ఇవ్వాలి

న్యాయవ్యవస్థ స్వతంత్రత కోసం కొలీజియం వ్యవస్థ ఉండాల్సిందే

ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలి: జస్టిస్ బీఆర్ గవాయ్

.. వివరాలు 4లో



## నేడు సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్
# ప్రమాణం

రాష్ట్రపతి ముర్ము సమక్షంలో..

హాజరుకానున్న ఏడు దేశాల ప్రధాన న్యాయమూర్తులు

పెండింగ్ కేసులకు ప్రాధాన్యత : సూర్యకాంత్

## దావోస్ తరహాలో
# గ్లోబల్ సమ్మిట్

**నభూతో నభవిష్యతిగా ఏర్పాట్లు ఉండాలి..**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం సూచన**

**అధికారులతో కలిసి పనుల పరిశీలన**



**జనతా న్యూస్, రంగారెడ్డి :** భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8 నుంచి 11వ తేదీ వరకు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025ను నభూతో నభవిష్యతి అన్న రీతిలో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు వివిధ దేశాల నుంచి ప్రఖ్యాత సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నందున దావోస్ సమ్మిట్ తరహాలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ -2025 ఏర్పాట్లను సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో

## సత్యసాయి.. ప్రజల్లో దేవుడిని చూసిన
# మహానుభావుడు




తెలంగాణలోనూ అధికారికంగా శతజయంతి ఉత్సవాలు

బాబా ట్రస్టు కార్యక్రమాలకు తోడ్పడతాం: సీఎం రేవంత్

పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు

02



## స్థానిక ఎన్నికలపై
# నేడు విచారణ

## హైకోర్టులో నిర్ణయం వెలువరించే చాన్స్

ఎన్నికలకు సిద్ధమని ఇప్పటికే ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ స్పష్టీకరణ

కోర్టు ఆదేశాలతర్వాత మరింత వేగంగా ఎన్నికల ఏర్పాట్లు

పీఆర్ కమిషనర్కు చేరిన సర్పంచ్ రిజర్వేషన్ల జాబితా

26 లేదా 27న షెడ్యూల్ విడుదలయ్యే చాన్స్

నేడు ఎన్నికల పరిశీలకులకు అవగాహన కార్యక్రమం



**జనతా న్యూస్, హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడే అవకాశం ఉంది.

ఎన్నికల నిర్వహణపై నేడు హైకోర్టులో విచారణ జరగనున్నది. గతంలో విచారణ సమయంలో ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తాము

మిగతా 2 లో

## మంత్రుల వాట్సాప్
# గ్రూప్స్ హ్యాక్



02

ఎస్బీఐ పేరుతో ఫేక్ ఏపీకే ఫైల్స్

అకౌంట్ బ్లాక్ అయిందని.. ఆధార్ అప్డేట్ చేసుకోవాలంటూ..

సీఎంవో పేరుతో ఉన్న గ్రూప్లో మేసేజ్ ఫార్వర్డ్

ప్రొఫైల్ డీపీ సైతం ఎస్బీఐ లోగోగా మార్చేసిన సైబర్ నేరగాళ్లు

బెట్టింగ్ యాప్స్ సైబర్ క్రిమినల్స్ పనే అంటున్ననిఘా వర్గాలు



## 2019లోనే డాక్టర్లపై
# 'ఉగ్ర' వల

**సోషల్ మీడియా ద్వారా బ్రెయిన్ వాష్**

టెలిగ్రామ్ ద్వారా రెచ్చగొట్టే వీడియోలు, సందేశాలు

యూట్యూబ్ సాయంతో ఐఈడీల తయారీ!

భారత్లోనే దాడుల ప్రణాళికకు హ్యాండ్లర్ల ప్రోత్సాహం

ఢిల్లీ బాంబు దాడి ఘటన దర్యాప్తులో కీలక విషయాలు

04

## కొలిక్కిరాని
## 'ఐ బొమ్మ' రవి కేసు..

పక్కకు పోయిన పైరసీ బొమ్మ

బెట్టింగ్, మనీ ల్యాండరింగ్‌పైనే ప్రశ్నలు

నేడు సాయంత్రానికి చంచల్‌గూడ జైలుకు రవి

మరోసారి కస్టడీ కోరే అవకాశం





**జనతా న్యూస్, హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐ బొమ్మ రవి కేసులో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుడు రవిని ఐదు రోజులు కస్టడీకి తీసుకున్న పోలీసులు.. నాలుగు రోజులుగా పలు కోణాల్లో

మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలపై నేడు విచారణ

మొదటి పేజీ తరువాయి



సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం లేఖ ఇచ్చింది. రిజర్వేషన్లు, సన్న ద్ధతను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం లేఖ ఇవ్వగానే ఎన్నికల సంఘం సైతం తామూ ఎలక్షన్స్ నిర్వహించేందుకు రెడీగా ఉన్నామని కోర్టుకు తెలిపింది. దీంతో నేటి విచారణలో కోర్టు ఏ విధంగా స్పందిస్తుం దనే ఆసక్తి నెలకొంది.

**50% రిజర్వేషన్లతో..**

50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇప్పటికే సూచించింది. ఈ నేపథ్యంలో కోర్టు సైతం వెంటనే ఎన్నికల నిర్వహణపై నేటి విచారణలో సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. మరోవైపు ఎన్నికలు నిర్వహించాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు సాధించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. ఇప్పటికే గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం జీవో జారీ చేసింది. దానికి అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. గతంలో 42 శాతం బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లలో తాజాగా మార్పులు జరిగాయి. కొత్త జాబితాలో బీసీలకు సీట్లు తగ్గి జనరల్ స్థానాలు పెరిగాయి. మహిళా సీట్లు సైతం కాస్త మారాయి. మహిళా రిజర్వేషన్లను లాటరీ విధానంలో ఖరారు చేసి గెజిట్ను ఆదివారం ప్రచురించారు. అదే రోజు రాత్రి గెజిట్లను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో అందించారు. వాటిని నేటి హైకోర్టు నిర్ణయం అనంతరం సాయంత్రం కల్లా ఎన్నికల కమిషన్కు అందించే అవకాశం ఉందని అధికార వర్గాల ద్వారా తెలిసింది. గెజిట్లతో పాటు ఎన్నికలకు సన్నద్ధతను వ్యక్తం చేస్తూ ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ ఇవ్వనుంది. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

**26 లేదా 27న షెడ్యూల్!**

ఈ నెల 25న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశారు. అందులో తీసుకున్న నిర్ణయం ఆధారంగా 26 లేదా 27 తేదీల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. డిసెంబర్ 11న మొదటి విడత ఎన్నికలు జరిగే అవకాశం ఉందని,

%ళ4:21 ఖఎ, 24/11/2025 రి ఎఱఅఅబ%: 15న, 19న వరుసగా విడుతల వారీగా (మూడు) ఎన్నికలు జరిగే అవకాశం ఉందని సమాచారం. ఇందుకు అనుగు ణంగా ఎన్నిక ల సంఘం ఏర్పాట్లు చేస్తున్న దని తెలిసింది. సర్పంచ్ఎన్నికలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు ఐఏఎస్ఐధికా రులను జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఎలక్షన్ కమిషన్ నియమించింది. ఈ నేపథ్యంలో వీరికి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులకు అవగా హన కల్పించనున్నారు. వీరు ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైన అనంతరం జిల్లాలకు వెళ్లి ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారు. రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక రిటర్నింగ్ఏధికారిని నియమించారు. వీరు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆదివా రం వార్డుల వారీగా తుది ఓటరు జాబి తా ను ప్రకటించారు. మరోవైపు రిజర్వేష న్లు ఖరారు కావడంతో ఎన్నికల్లో పోటీ చేసేం దుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు.

# మైక్రో ఫైనాన్స్ వేధింపులకు వివాహిత బలి

## మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఘటన

**తూప్రాన్, నవంబరు 23 :** మైక్రోఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. తూప్రాన్ ఎస్ఐ శివానందం కథనం ప్రకారం... తూప్రాన్‌కు చెందిన ఎన్నెల్లి కృష్ణ, వరలక్ష్మి (35) దంపతులు. వారు క్రిష్ బ్యాంకులో రూ. 70వేలు, బంధన్ బ్యాంకులో రూ. 69వేలు, ఫైవ్ స్టే బ్యాంకులో రూ. 4 లక్షల వరకు ఇంటి అవసరాల నిమిత్తం రుణాలు తీసుకున్నారు. అయితే కొన్ని నెలల నుంచి కృష్ణ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో రుణాలు చెల్లించలేకపోయారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఓ బ్యాంకు ఏజెంట్లు ఇంటికి వచ్చి రుణం చెల్లించాలని పట్టుబట్టారు. దీంతో వరలక్ష్మి తీవ్ర మనస్తాపానికి గురై భర్తతో గొడవపడింది. అనంతరం ఇంట్లో నుంచి వెళ్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొలిక్కిరాని 'ఐ బొమ్మ' రవి కేసు..

మొదటి పేజీ తరువాయి



విచారిస్తున్నారు. సోమవారంతో కస్టడీ పూ-ర్తవుతుంది. నాలుగు రోజుల విచారణ ముగిసినప్పటికీ.. రవి నుంచి వివరాలు రాబట్టడంలో పోలీసులు ఎలాంటి పురోగతీ సాధించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఎన్ని కోణాల్లో ప్రశ్నిస్తున్నా అతడు సహకరించట్లేదని.. 'తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా' అనే చెబుతున్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. మొదట్లో అతడు ఓటీటీల్లో విడుదలైన సినిమాలను వేరేవారి (థర్డ్‌పార్టీ) నుంచి కొనుగోలు చేసి తన వెబ్‌సైట్లలో పెట్టి ప్రజలకు ఉచితంగా అందించినట్టు.. తర్వాతి కాలంలో ఓటీటీలోకి రాక ముందే కొత్త సినిమాలను ఐబొమ్మలో పెట్టేవాడని పోలీసులు గుర్తించారు. అదెలా సాధ్యమైంది అని పోలీసులు ఎంతగా ప్రశ్నించినా రవి ఎలాంటి వివరాలూ వెల్లడించలేదని తెలిసింది. తొలుత ఐబొమ్మ రవికి సినిమాలు విక్రయించిన ఆ థర్డ్‌పార్టీ వ్యక్తులు ఎవరు అనే దానిపై పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం. అలాగే.. ఐబొమ్మ మాటున రవి ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్, రవి ఖాతాల ద్వారా జరిగిన రూ.కోట్ల విలువైన ఆర్థిక లావాదేవీలపైనే పోలీసులు ఎక్కువగా దృష్టిసారించినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన సమాచారం పూర్తిగా సాంకేతికపరమైనది కావడంతో పోలీసులు రవి ఖాతాలున్న 35 బ్యాంకులకు పోలీసులు లేఖలు రాశారు. వాటి నుంచి పూర్తి సమాచారం వస్తే తప్ప.. కేసులో పురోగతి సా2ధించలేమని పోలీసులు పేర్కొన్నారు. కాగా.. ఐబొమ్మ రవిని అరెస్టు చేసినా సినిమా పైరసీ మాత్రం ఆగడంలేదు. రెండు రోజుల క్రితం విడులైన సినిమాలు సైతం పైరసీకి గురై వివిధ వెబ్‌సైట్లలో ప్రత్యక్షం అవడంతో సైబర్ క్రైమ్ పోలీసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక.. న్యాయస్థానం రవికి అనుమతించిన పోలీస్ కస్టడీ సోమవారం ముగియనున్న నేపథ్యంలో సాయంత్రం అతడికి వైద్యపరీక్షలు నిర్వహించి, న్యాయస్థానంలో హాజరుపరచి చంచల్‌గూడ పీఎస్‌కు తరలిస్తారు. అయితే విచారణ కొలి క్కి రావాలంటే నిందితుణ్ని మ-రోసారి కస్టడీకి ఇవ్వాల్సిందిగా పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది.

# దావోస్ తరహాలో గ్లోబల్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి

ఆదివారం పరిశీలించారు. స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ భవన సముదాయ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో సమ్మిట్ నిర్వహించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోందనిచెప్పారు. సదస్సుకు వివిధ దేశాల రాయబారులు కూడా హాజరయ్యే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. పాసులు లేకుండా, సమ్మిట్‌తో సంబంధం లేని వ్యక్తులు ఎవరూ ప్రాంగణంలోకి రావడానికి వీలులేదని స్పష్టం చేశారు. శాఖలవారీగా నిర్దేశించిన అధికారులకు మాత్రమే ప్రవేశం ఉండాలని చెప్పారు. అలాగే సమ్మిట్‌కు హాజరయ్యే మీడియా ప్రతినిధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



**ఏటా గ్లోబల్ సమ్మిట్**

ఫ్యూచర్ సిటీలో ప్రతి సంవత్సరం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందువల్ల ఈ ఏడాది నిర్వహించే సమ్మిట్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమ్మిట్ రోల్ మోడల్‌గా నిలిచిపోవాలని అన్నారు. ఫ్యూచర్ సిటీకి మూడు రాష్ట్రాల రాజధానులను నేరుగా అనుసంధానం చేస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారులు నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు. వీటికి సమాంతరంగా బుల్లెట్ రైలు మార్గాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**స్కిల్ యూనివర్సిటీ పనులపై అసంతృప్తి**

ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ పనులు ఆశించిన స్థాయిలో జరగకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన ఆయన.. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ పనులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

# సత్యసాయి.. ప్రజల్లో దేవుడిని చూసిన మహానుభావుడు

**తెలంగాణలోనూ అధికారికంగా శతజయంతి ఉత్సవాలు**

**బాబా ట్రస్టు కార్యక్రమాలకు తోడ్పడతాం: సీఎం రేవంత్**

**పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు**



**అనంతపురం :** భగవాన్ సత్యసాయి ప్రజల్లోనే దేవుడిని చూశారని, ప్రేమ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందనేది ఆయన సందేశమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాబా సందేశం యుగయుగాలపాటు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణలోనూ సాయిబాబా శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బాబా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడానికి తమ ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో రేవంత్ ప్రసంగించారు. "తన సేవలతో ప్రజలలో సత్యసాయి దేవుడయ్యారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడం ద్వారా ట్రస్టు లక్షలాది మంది జీవితాలకు వెలుగునిచ్చింది. ప్రభుత్వాలకు సరితూగే స్థాయిలో, కొన్ని సందర్భాల్లో అంతకుమించి సేవలు అందిస్తోంది. ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో బాబా ఆస్పత్రులు అనేక మందికి ప్రాణదానం చేస్తున్నాయి. తెలంగాణలోని పాలమూరు, ఏపీలో అనంతపురం జిల్లా లాంటి కరువు ప్రాంతాల్లో ప్రభుత్వాలు పరిష్కరించలేని తాగునీటి సమస్యను బాబా ట్రస్టు పరిష్కరించింది. అందుకే సత్యసాయి ప్రాణమిచ్చే దేవుడి స్థానాన్ని పొందారు" అని రేవంత్ పేర్కొన్నారు. శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు భగవాన్ సత్యసాయిబాబా ప్రతిరూపమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఆయన బోధనలు.. 'అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు, ఎల్లప్పుడూ సాయపడు, ఎన్నటికీ బాధించకు' వంటివి విశ్వవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. 1964-65 మధ్య తన కుటుంబానికి సత్యసాయి ఆశీస్సులు అందాయని.. తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి, 15 రోజులు ఇక్కడ ఉండి బాబా ఆశీస్సుల అందుకోవడం దైవిక శక్తికి నిదర్శనమని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. సంఘర్షణలు, ఒత్తిళ్లతో నిండిన నేటి ప్రపంచానికి ఆయన బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమన్నారు.

కాగా, మానవ విలువల వికాసానికి సత్యసాయి అందించిన సేవలు అపూర్వమని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి కొనియాడారు. మానవత్వం, దైవత్వం మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు సత్యసాయి ట్రస్టును ఏర్పాటు చేయడం బాబా తీసుకున్న దైవ నిర్ణయమని చెప్పారు. ఆయన శత జయంత్యుత్సవాలు భావి తరాలకు సేవామార్గంలో పునఃసమర్పణగా నిలవాలని ఆకాంక్షించారు.

**లక్ష్యం కోసం అవతరించిన మహోన్నతుడు**

ప్రజలకు జ్ఞానాన్ని బోధించి, సన్మార్గం చూపే లక్ష్యంతో అవతరించిన మహోన్నతుడు సత్యసాయిబాబా అని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. "సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను బాబా ప్రభావితం చేశారు. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారు. భగవాన్ మనో దర్శనం ద్వారా దేశ, విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎక్కడా లేని ప్రశాంతతను పుట్టపర్తిలో పొందారు" అని పేర్కొన్నారు. ఇక ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థమని సత్యసాయి బోధించారని.. భగవాన్ శతజయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని మంత్రి లోకేశ్ చెప్పారు.



**సర్వం.. సాయి స్మరణ**

పుట్టపర్తి: 'సత్యమే యథార్థం. అదే నా తత్వం. నాపేరు కూడా సత్యం. నా ప్రచారమే సత్యం. నేనే సత్యం..' అని ప్రకటించుకున్న పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకలకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు, ప్రముఖులు తరలివచ్చారు. వేడుకలలో చివరి రోజు, సత్యసాయి జయంతి అయిన ఆదివారం పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియం ఉదయం ఏడు గంటలకే భక్తజనంతో నిండిపోయింది. నిర్మల, నిస్వార్థ సేవ, ప్రేమను పంచిన సత్యసాయికి జయము జయము అని భక్తులు స్మరించుకున్నారు. శాంతి వేదిక వద్దకు చేరుకున్న స్వర్ణ రథానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ మంగళహారతి ఇచ్చారు. అనంతరం వేదికపై సత్యసాయి శత జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆర్‌జే రత్నాకర్ అతిథులకు స్వాగతం పలికారు. శత జయంతి వేడుకలలో రెండు రోజులపాటు పాల్గొన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ సత్కరించారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రారంభించిన సత్యసాయి మిషన్‌కు భక్తులే మూలస్తంభాలు అని అన్నారు. వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా వీవీఐపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇంటికి వితంతువుతో భూమి పూజ

### మూఢ నమ్మకాలను వీడాలని మంత్రి జూపల్లి పిలుపు

### మహిళలు అనవసర ఆర్భాటాలకు వెళ్లొద్దని సూచన

**కొల్లాపూర్ :** సమాజంలో ప్రతీ ఒక్కరు మూఢ నమ్మకాలు, దురాచారాలను విడనాడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ కుమారుడు రాముడు పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరయింది. అతడి భార్య గర్భిణి కావడంతో పూజలో పాల్గొనలేదు. దీంతో రాముడు తల్లి లక్ష్మీదేవమ్మను భూమి పూజ చేయాలని మంత్రి జూపల్లి కోరారు. ఆమె వితంతువు అని మంత్రికి చెప్పడంతో.. ఇలాంటి దురాచారాలను కొనసాగించడం మంచిది కాదని చెప్పారు. వృద్ధురాలు లక్ష్మీదేవమ్మతో కొబ్బరికాయ కొట్టించి, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయించారు. వారి కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇంటి బేస్‌మెంట్ నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణం మంజూరు చేయాలని సెర్ప్ అధికారులను ఆదేశించారు. కాగా, మహిళలు అనవసర ఆర్భాటాలకు పోయి రూ.లక్షలు ఖర్చు చేయొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా.. పట్టు చీర, పట్టు పంచె, ఫంక్షన్లు అని పోటాపోటీగా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దీంతో ఎంత సంపాదించినా, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చినా అప్పుల పాలవుతున్నారని చెప్పారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల, పాన్‌గల్, చిన్నంబావి మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు చీరలు.. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జూపల్లి పంపిణీ చేశారు.

# జీవో 46తో బీసీలకు రాజకీయ సమాధి

### బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాసగౌడ్



**హైదరాబాద్ :** బీసీలను రాజకీయంగా అణచివేసేందుకే ప్రభుత్వం జీవో 46ను తీసుకువచ్చిందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాసగౌడ్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికి ప్రాముఖ్యత ఇచ్చేందుకే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. జీవో 46కు వ్యతిరేకంగా అంబర్‌పేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో 46 ప్రతులను వారు చించివేశారు. అనంతరం జాజుల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46ను రద్దు చేయాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ చేసుకున్న చీకటి ఒప్పంద ఫలితమే జీవో 46 అని విమర్శించారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కో-చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రచయిత్రి సుధాదేవి రామరాజు కన్నుమూత



**హైదరాబాద్ :** ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు(73) ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని స్వగృహంలో కన్నుమూశారు. ఆమెకు భర్త డాక్టర్ వంశీ రామరాజు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వంశీ ఇంటర్నేషనల్ సాంస్కృతిక సంస్థ అధినేత డాక్టర్ వంశీ రామరాజు సతీమణి డాక్టర్ తెన్నేటి సుధాదేవి తెలుగు అకాడమీలో ఉపసంచాలకులుగా సుదీర్ఘకాలం పనిచేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా రచనలు కొనసాగించారు. తెలుగు సామెతలు, నాటికలతో సాహిత్య ప్రక్రియలో 20కిపైగా రచనలు చేసి పలు సంస్థలచే అవార్డులు, రివార్డులు అందుకున్నారు. నల్లకుంటలోని నివాసంలో సుధాదేవి భౌతికకాయాన్ని సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత రామ సత్యనారాయణతోపాటు పలువురు ప్రముఖులు సందర్శించి, నివాళులర్పించారు. సుధాదేవి రామరాజు అంత్యక్రియలు సోమవారం ఉదయం అంబర్‌పేట శ్మశాన వాటికలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## లంబాడాలను ఎస్టీల నుంచి తొలగించాల్సిందే

### ఉట్నూర్ ధర్మ యుద్ధం మహాసభలో డిమాండ్

### కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు

**ఉట్నూర్, నవంబరు 23 :** లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాల్సిందేనని ఆదివాసీలు డిమాండ్ చేశారు. సామాజికంగా, ఆర్థికంగా తమ కంటే ఎన్నో రెట్లు ముందున్న లంబాడాలు.. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో గిరిజన కోటా అవకాశాలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. చదువు, చైతన్యం లేక గూడేలకే పరిమితమై.. అనేక రంగాల్లో వెనుకబడిన ఆదివాసీలు.. లంబాడాలతో పోటీ పడలేకపోతున్నారని అన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా అనేక రాష్ట్రాల్లో బీసీ కోటాలో ఉన్న లంబాడాలను.. తెలంగాణలో కూడా అదే జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని ఎంపీడీవో గ్రౌండ్‌లో ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 'ఆదివాసీల ధర్మ యుద్ధం మహాసభ' జరిగింది. లంబాడాలను ఎస్టీల నుంచి తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ తరహాలో రాజకీయ చైతన్యం పొంది, ఉద్యమాలు చేయాలని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఆదివాసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు. రాష్ట్రంలోని విద్య, ఉద్యోగ రాజకీయ అవకాశాల్లో ఆదివాసీలు నష్టపోతున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తెలిపారు. ప్రభుత్వం దిగి రావాలంటే ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# మంత్రుల వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్

### ఎస్బీఐ పేరుతో ఫేక్ ఏపీకే ఫైల్స్
### అకౌంట్ బ్లాక్ అయిందని.. ఆధార్ అప్డేట్ చేసుకోవాలంటూ..
### సీఎంవో పేరుతో ఉన్న గ్రూప్లో మేసేజ్ ఫార్వర్డ్
### ప్రొఫైల్ డీపీ సైతం ఎస్బీఐ లోగోగా మార్చేసిన సైబర్ నేరగాళ్లు
### బెట్టింగ్ యాప్స్ సైబర్ క్రిమినల్స్ పనే అంటున్ననిఘా వర్గాలు



**హైదరాబాద్ :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు సైబర్ నేరగాళ్లు సవాలు విసురుతున్నారు. రాష్ట్రంలో నిత్యం సైబర్ క్రైమ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. హైదరాబాద్ టార్గెట్గా సైబర్ క్రైమ్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో సైబర్ నేరగాళు ఎంతకైనా తెగిస్తున్నారు. విదేశాల నుంచి అపరేట్ చేస్తూ దోచుకుంటున్నారు. ఇటీవల హైకోర్టు వెబ్సైట్ను దుండగులు హ్యాక్ చేసినట్ల హైకోర్టు రిజిస్ట్రార్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన మరువక ముందే తాజాగా మీడియా సంబంధిత సమాచారాల కోసం క్రియేట్ చేసిన మంత్రుల వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్ అయ్యాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోగోతో ఏపీకే ఫైల్ పంపి వందల సంఖ్యలో ఫోన్ నంబర్లను హ్యాక్ చేశారు. పలు చర్యలకు పాల్పడుతూ సైబర్ సెక్యురిటీకి సవాలు విసురుతున్నారు.

**ఎస్బీఐతో పేరుతో మాల్వేర్ పంపించి..**

సైబర్ నేరగాళ్లు ఎస్బీఐ పేరుతో ఏపీకే ఫైల్స్ పంపి ఆదివారం తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్ Your SBI account will be blocked.. Update Aadhaar.. SBI AADHAR UP-DATE.APK అంటూ మాల్వేర్ పంపించి ఫోన్లను హ్యాక్ చేశారు. ఈ క్రమంలో మీడియా గ్రూప్లో గందరగోళం నెలకొంది. సీఎంవో గ్రూప్తో ఉన్న వాట్సాప్ గ్రూప్లో మేసేజ్ ఫార్వార్డ్ అయింది. గ్రూప్ ప్రొఫైల్ డీపీని ఎస్బీఐ లోగోగా మార్చారు. ఆ గ్రూప్ లో ఉండి ఏపీకే ఫైల్ డౌన్లోడ్ చేసిన వారందరి ఫోన్లు దాదాపు హ్యాక్ అయ్యాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు అందుబాటులో ఉండరని, బ్యాంకులకు సైతం సెలవు ఉండటంతో ఇదే అదునుగా హ్యాకింగ్కు పాల్పడారని సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో బాధితులు సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయించారు.

**అప్రమత్తత అవసరం**

బెట్టింగ్ యాప్, ట్రేడింగ్ ఫ్రాడ్స్ పేరుతో మోసాల కు పాల్పడుతున్న సైబర్ క్రిమినల్స్ ఆర్థిక మూలాలపై తెలంగాణ పోలీసులు దెబ్బ కొట్టారు. ఇటీవల ఇంటర్ స్టేట్ ఆపరేషన్స్ కూడా చేపట్టారు. 81 మంది నిందితులను 25 రోజుల పాటు నిఘా ఉంచి అరెస్ట్ చేశారు. ఐదు రాష్ట్రాల్లో నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో బ్యాంక్ ఉద్యోగులను కూడా గుర్తించారు. ఏడాది కాలంలో 300 మందికి పైగా సైబర్ నిందితులను అరెస్ట్ చేసినట్లు సైబర్ సెక్యూరిటీ అధికారులు తెలుపు తున్నారు. నిందితుల అరెస్ట్, కట్టుదిట్టమైన చర్యలతో కేటుగాళ్ల ఆర్థిక మూలాలు దెబ్బతినడంతో సైబర్ ఎటాక్స్కు పాల్పడుతున్నట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలుపుతున్నది. ఈ క్రమంలో వెబ్సైట్స్ హ్యాక్ చేయ డం, ఏపీకే ఫైల్స్ పంపి బ్యాంకు ఖాతాలను గుల్ల చేయ డం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తున్నది. అంతేగాక ప్రజల్లో డిజిటల్ అరెస్ట్ వంటి నేరాలపై అవ గాహన కొంత మేరకు పెరిగిందని, ట్రేడింగ్ ఫ్రాడ్స్ పట్ల కూడా అవగాహన రావాలని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు. ఏపీకే ఫైల్స్పై కూడా అప్ర మత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# టిమ్స్‌పై సర్కారుది నేరపూరిత నిర్లక్ష్యం

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబరు 23 :** ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై సీఎంకు ఉన్న శ్రద్ధ ప్రజలకు వైద్య సేవలందించే ఆసుపత్రులపై లేకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తిచేయకుండా, పేదలకు వైద్యం అందించకుండా దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం నేరపూరిత నిర్లక్ష్యం చూపుతోందన్నారు. వీటిని ఎప్పుడు ప్రారంభిస్తారో కోతల రేవంత్‌రెడ్డి చెప్పాలని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన డిమాండ్ చేశారు. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులపై ప్రభుత్వం తీరు చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. సీఎం సహా కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప దాటదని చెప్పడానికి టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జాప్యమే నిదర్శనమన్నారు.

# చేనేత కార్మికుల బతుకులు దయనీయం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**కొత్తకోట, నవంబరు 23 :** రాష్ట్రంలో చేనేత కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోటలోని వీవర్స్ కాలనీలో ఆదివారం పర్యటించిన ఆమే.. చేనేత కార్మికుల కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నేతన్నలు ఎంతో నైపుణ్యం, కళాత్మకతతో చీరలు తయారు చేస్తున్నా.. వారి ఉత్పత్తులను మార్కెట్‌లో నేరుగా అమ్ముకునే పరిస్థితి లేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వ్యాపారులపై ఆధారపడి జీవనం సాగించాల్సి వస్తోందన్నారు.



# పుట్టి పెరిగిన ఊరు రుణం తీర్చుకుంటా..

### రహత్‌నగర్‌ను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా: మహేశ్ గౌడ్

### 11 ఎకరాల భూమిని గ్రామాభివృద్ధికి విరాళం ఇచ్చిన పీసీసీ చీఫ్



**భీమ్‌గల్ :** తాను పుట్టి పెరిగిన మారుమూల గ్రామమైన రహత్‌నగర్ రుణం తీర్చుకుంటానని.. రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతానని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. తన తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని రహత్‌నగర్‌లో దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలను మంజూరు చేయించిన మహేశ్ గౌడ్.. ఆ నిర్మాణ పనులకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. మహేశ్ గౌడ్ ఊరిలోకి అడుగుపెట్టగానే గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రహత్‌నగర్ గ్రామాభివృద్ధి కోసం మహేశ్ గౌడ్ తన 11 ఎకరాల సొంత భూమిని విరాళంగా ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు 10 ఎకరాలు, సబ్ స్టేషన్‌కు ఎకరా భూమి ఇచ్చానని, తన గ్రామానికి ఎంత సేవ చేసినా తక్కువేనన్నారు. రహత్‌నగర్ మీదుగా కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ, ధర్మపురి దేవాలయాలను కలుపుతూ టెంపుల్ కారిడార్ రోడ్డు నిర్మాణానికి రూ.380 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల తమ గ్రామం అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఎగరవేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు.

**కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం..**

తెలంగాణలో బీసీలు 65 శాతం మంది ఉన్నారని, బీసీలంతా ఏకం కావాల్సిన అవసరముందని మహేశ్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం దక్కిందని.. అరుగుల రాజారాం, వి.హనుమంతరావు, డి.శ్రీనివాస్ వంటి వారిని పీసీసీ చీఫ్‌లుగా నియమించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ధర్మపురి సంజయ్ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మహేశ్ గౌడ్ ప్రసంగించారు. కాంగ్రెస్ బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపిందని గుర్తు చేశారు. నూతనంగా నియమించిన డీసీసీ, సీసీసీ అధ్యక్షుల్లో 75 శాతం మంది బీసీలనే నియమించామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఆర్.భూపతిరెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఏఐ దుర్వినియోగాన్ని అడ్డుకోవాలి

## గ్లోబల్ కాంపాక్ట్‌ను ఏర్పాటు చేయాలి..

## జీ20 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు



**జొహాన్నెసబర్గ్ :** ప్రపంచవ్యాప్తంగా ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు గ్లోబల్ కాంపాక్ట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహాన్నెసబర్గ్‌లో జరుగుతున్న జీ20 సదస్సు మూడో సెషన్‌ను ఉద్దేశించి ఆదివారం ఆయన మాట్లాడారు. 'అందరికీ పారదర్శకమైన, న్యాయమైన భవిష్యత్తు- కీలక ఖనిజాలు-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' అంశాలపై ఈ సెషన్‌లో చర్చిస్తున్నారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. ఏఐ వినియోగంలో తగిన మానవ పర్యవేక్షణ, డిజైన్ సేఫ్టీ, పారదర్శకత ఉండాలన్నారు. డీప్ ఫేక్‌కు, నేరాలు, ఉగ్రవాద కార్యకాలాపాలకు ఏఐని వినియోగించకుండా కఠిన పరిమితులు విధించాలని సూచించారు. ఏఐ వ్యవస్థను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఏఐ అనేది మానవ సామర్థ్యాన్ని మరింత పెంచేదిగా ఉండాలని, కానీ.. అంతిమ నిర్ణయం తీసుకునే బాధ్యత మాత్రం మనుషుల చేతిలోనే ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ పట్ల 'నేటి ఉద్యోగాలు'గా ఉన్న అభిప్రాయం.. 'రేపటి సామర్థ్యాలు'గా మారాలన్నారు. ఈ విషయంలో వేగవంతమైన సృజనాత్మకత కోసం చైతన్యవంతమైన ప్రతిభ అవసరమని, తాము ఢిల్లీలో నిర్వహించనున్న జీ20 తదుపరి సదస్సులో ఈ అంశాన్ని చేరుస్తామని చెప్పారు. భారత్‌లో ఏఐ ప్రయోజనాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందేలా తాము చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం ఇండియా-ఏఐ మిషన్‌ను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఏఐ ప్రభావ సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వనున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు జీ20 దేశాలన్నీ హాజరు కావాలని కోరారు.

భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలి..

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడం అనివార్యమని మోదీ అన్నారు. మొత్తంగా ప్రపంచ పరిపాలనా వ్యవస్థలోనే సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందంటూ భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల (ఐబీఎసఏ) గ్రూప్ సందేశం ఇవ్వాలన్నారు. ఆదివారం ఐబీఎస్ఏ నేతల సదస్సులో మోదీ మాట్లాడారు. ప్రపంచం చీలికలకు, విభజనకు గురవుతున్నట్లు కనిపిస్తున్న తరుణంలో ఐక్యత, సహకారం, మానవత్వ సందేశాన్ని ఐబీఎస్ఏ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఐబీఎసఏ-ఎన్ఎసఏ సమావేశాన్ని సంస్థాగతం చేయడం ద్వారా మూడు దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయాలని దక్షిణాఫ్రికా, బ్రెజిల్ అధ్యక్షులు సిరిల్ రమఫోసా, లులా డా సిల్వకు భారత ప్రధాని ప్రతిపాదించారు.

# ప్రభుత్వ వ్యతిరేక తీర్పులు ఇవ్వక్కర్లేదు

## అలా ఇస్తేనే స్వతంత్రంగా వ్యవహరించే జడ్జి అనుకుంటారనే భావన సరికాదు

## కోర్టు ముందున్న పత్రాలు, ఆధారాల మేరకే తీర్పులు ఇవ్వాలి

## న్యాయవ్యవస్థ స్వతంత్రత కోసం కొలీజియం వ్యవస్థ ఉండాల్సిందే

## ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలి: జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూఢిల్లీ :** ఎవరైనా న్యాయమూర్తి తాను స్వతంత్రుడనని నిరూపించుకునేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వాల్సిన పనిలేదని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. అయితే న్యాయమూర్తులు స్వతంత్రంగా వ్యవహరించక తప్పదని, కోర్టు ముందున్న ఆధారాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. విద్వేషపూరిత ప్రసంగాలను నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఒక చట్టం అవసరమని చెప్పారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా ఆదివారం పదవీ విరమణ చేసిన జస్టిస్ గవాయ్ తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. "ఒక న్యాయమూర్తిగా తమ ఎదుట ఉన్నది ప్రభుత్వమా, ప్రైవేటు వ్యక్తులా అన్నదానిని బట్టి నిర్ణయం తీసుకోకూడదు. కోర్టు ముందున్న పత్రాలు, ఆధారాలను బట్టి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటేనే స్వతంత్రంగా వ్యవహరించే జడ్జి అనే భావన కొందరిలో ఉంది. అది సరికాదు. స్వతంత్రంగా వ్యవహరించే న్యాయమూర్తి అని నిరూపించుకునేందుకు ప్రభుత్వం చేసే ప్రతిదానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వాల్సిన అవసరం లేదు" అని గవాయ్ చెప్పారు.

**కొలీజియం వ్యవస్థ తప్పనిసరి!**

ప్రజల్లో న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కొనసాగాలంటే.. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించాల్సిందేనని జస్టిస్ గవాయ్ చెప్పారు. జడ్జీల నియామకాలకు సంబంధించిన కొలీజియం వ్యవస్థపై కొన్ని విమర్శలు ఉన్నా.. న్యాయవ్యవస్థ స్వతంత్రతను నిలుపుకొనేందుకు అది తప్పనిసరని పేర్కొన్నారు. అదే సమయంలో నిఘా, దర్యాప్తు సంస్థలు, కేంద్ర న్యాయశాఖ నుంచి వచ్చే నివేదికలు, సూచనలను కొలీజియం కచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. కొందరు మహిళా న్యాయమూర్తులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించే ప్రతిపాదనను పరిశీలించామని.. కానీ కొలీజియంలో ఏకాభిప్రాయం రాకపోవడంతో నియమించలేకపోయామని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

**గవర్నర్లకు గడువు విధించలేం.**

గవర్నర్లకు గడువు విధించలేమన్న తాజా తీర్పుపై విమర్శలను ప్రస్తావించగా.. "రాజ్యాంగంలో లేని దానిని మేం చెప్పలేం. రాజ్యాంగం వ్యవస్థల మధ్య అధికారాలను విభజించింది. అందువల్ల గవర్నర్లకు గడువును నిర్దేశించలేమని చెప్పాం. అదే సమయంలో అవసరమైన మేర న్యాయ సమీక్షకు అంగీకరించాం. గవర్నర్లు సుదీర్ఘకాలం బిల్లులను పెండింగ్‌లో పెట్టడం సరికాదని, అలాంటి సమయంలో న్యాయ సమీక్ష ఉంటుందని స్పష్టం చేశాం" అని చెప్పారు. ప్రొటోకాల్ ప్రకారం గవర్నర్ కంటే సుప్రీం చీఫ్ జస్టిస్ ఎప్పుడూ పైస్థాయిలో ఉంటారని పేర్కొన్నారు. ఇక పాలన వ్యవస్థ నుంచి తాను ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోలేదని తెలిపారు.

**రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలి..**

తన తండ్రి పెంపకం, రాజ్యాంగ సూత్రాలు, సామాజిక, ఆర్థిక న్యాయం తదితర అంశాలు తనను ప్రభావితం చేశాయని.. రాజ్యాంగ సూత్రాలకు, ప్రాథమిక హక్కులకు మధ్య సమతౌల్యం ఉండాలనేది తన నమ్మకమని గవాయ్ చెప్పారు. రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలన్నది తన అభిమతమని, దానిపై చట్టం చేసే బాధ్యత ప్రభుత్వానిదని పేర్కొన్నారు. రిజర్వేషన్ల విషయంలో ఒక పెద్ద అధికారి కుమారుడు, మరో వ్యవసాయ కూలీ కుమారుడు ఇద్దరినీ ఒకేలా చూడటం సరికాదన్నారు. రిజర్వేషన్లతో కొన్ని ఎస్సీ కుటుంబాలు తరతరాలుగా ప్రయోజనం పొందుతూనే ఉన్నాయని చెప్పారు.

# నేడు సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం



**న్యూఢిల్లీ :** జస్టిస్ సూర్యకాంత్ భారతదేశ 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా ప్రమాణం చేయనున్నారు. జస్టిస్ సూర్యకాంత్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ప్రమాణం చేయించనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఆరు దేశాల ప్రధాన న్యాయమూర్తులు సీజేఐ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కానున్నారు. భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిసలు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొననున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశీ అతిథులు రావడం ఇదే తొలిసారి. జస్టిస్ సూర్యకాంత్ సుమారు 15 నెలల పాటు సీజేఐ పదవిలో ఉంటారు. 2027 ఫిబ్రవరి 9న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వ్యక్తిగా నిలవనున్నారు. సీజేఐ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవనున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అలాగే, 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.



# నిస్వార్థ సేవలకు సాయి ప్రతిరూపం

## ఆయన బోధనలతో కోట్ల మంది ప్రభావితం

## ఇతరుల కోసం జీవించడమే నిజమైన ఆధ్యాత్మికత

## బాబా వారసత్వాన్ని మాటల్లో కాకుండా సేవల్లో చూపాలి

## శత జయంతి వేడుకల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పిలుపు

**అనంతపురం :** శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు సత్యసాయిబాబా ప్రతిరూపమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఆయన బోధనలు.. 'అందరినీ ప్రేమించు- అందరినీ సేవించు', 'ఎల్లప్పుడూ సాయపడు-ఎన్నిటికీ బాధించకు' వంటివి విశ్వవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ఆయన ప్రసంగించారు. తొలుత భారత మాతకు, సత్యసాయికి ప్రణమిల్లారు. వేదికపై ఆంధ్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, మంత్రి లోకేశ్, పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కలిసి పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని ఉపరాష్ట్రపతి చెప్పారు. 1964-65 మధ్య తన కుటుంబానికి సత్యసాయి ఆశీస్సులు అందాయని.. తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి, 15 రోజులు ఇక్కడ ఉండి సాయిబాబా ఆశీస్సుల అందుకోవడం బాబా దైవిక శక్తికి నిదర్శనమని తెలిపారు. 'ఈ ఆధ్యాత్మిక, పవిత్ర క్షేత్రాన్ని సందర్శించే అవకాశం దక్కినందుకు కృతజ్ఞతలు. ఇతరుల కోసం జీవించడమే నిజమైన ఆధ్యాత్మికత. ఓ తమిళ కవి తన పద్యాల్లోనూ ఇదే చెప్పారు' అని వెల్లడించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్యసాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్ర చికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తుల్లో సాయం తదితర కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారం అవుతున్నాయని కొనియాడారు. తెలుగుగంగ ప్రాజెక్టు పునరుద్ధరణ, చెన్నైకి నిరంతరం తాగునీటి సరఫరాకు సత్యసాయి చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు.

సంఘర్షణలు, ఒత్తిళ్లతో నిండిన నేటి ప్రపంచానికి ఆయన బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమని తెలిపారు. సత్యసాయి మహా సమాధి అయిన తర్వాత కూడా భక్తులు ఇక్కడకు వచ్చి సేవల్లో కొనసాగడం అభినందనీయమన్నారు. 'సేవ మానవత్వాన్ని కలుపుతుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మనందరి బాధ్యత' అని ఆయన అన్నారు. భగవాన్ వారసత్వాన్ని మాటల్లో కాకుండా సేవల్లో కొనసాగించాలని ఉపరాష్ట్రపతి పిలుపిచ్చారు.

# 2019లోనే డాక్టర్లపై 'ఉగ్ర' వల

## సోషల్ మీడియా ద్వారా బ్రెయిన్ వాష్



ఢిల్లీ బాంబు దాడి ఘటనపై దర్యాప్తులో కీలక విషయాలు బయటకొస్తున్నాయి. ఈ ఉగ్రదాడిలో ప్రమేయమున్న వైద్యులపై 2019లోనే 'ఉగ్ర' వల వేశారు. అప్పటి నుంచి ఆ డాక్టర్లను ఉగ్రవాదం బాటప ట్టించే ప్రయత్నాలు సోషల్ మీడియా వేదికగా వేగంగా జరిగాయి. విదేశాల నుంచి పనిచేసే హ్యాండ్లర్ల ద్వారా ఉన్నత విద్యావంతులైన నిపుణుల్లో పూర్తిగా డిజిటల్ మార్గాల ద్వారా ఉగ్రవాద భావ జాలాన్ని నింపి టెర్రరిస్టులుగా మార్చారని అధికారవర్గాలు పేర్కొన్నాయి. వారిని ఆన్ లైన్లో బ్రెయిన్ వాష్ చేసి దాడులకు ఉసి గొల్పినట్టు తెలిపాయి. పాకిస్తాన్, ఇతర దేశాలలో ఉన్న హ్యాండ్లర్లు ఈ వైద్యుల సోషల్ మీడియా కార్యకలాపాలను పర్య వేక్షించారని దర్యాప్తులో తేలింది. డాక్టర్ ముజమ్మిల్ గనై, డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ ఉమర్ నబీ వంటి సభ్యులు గతంలో ఫేస్బుక్, ఎక్స్లో యాక్టివ్గాల ఉండగా వారిని టెలిగ్రామ్ గ్రూపుల్లో చేర్చి ఉగ్రబాట పట్టించారని చెబుతున్నారు. రెచ్చగొట్టే వీడియోలు, సందేశాలు, ఏఐ జనరేటెడ్ కంటెంట్ వారికి పంపించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

**యూట్యూబ్ సాయంతో ఐఈడీల తయారీ!**

ఉగ్రవాద దాడులకు ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీ)లు ఎలా సృష్టించాలో తెలుసుకోవడానికి వారు యూట్యూబ్ను ఉపయోగించినట్టు అధికా రులు గుర్తించారు. టాస్కు అప్పగించ దానికి ముందు సులభంగా యాక్సెస్ చే యగల యూట్యూబ్ ట్యుటోరియల్స్, వ ర్చువల్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. నింది తులైన వైద్యులు ఉగ్రవాద సంస్థలో చేరడానికి సిరియా, అఫ్గానిస్తాన్కు వెళ్లాలని కోరుకున్నారని, కానీ వారి హ్యాండ్లర్లు భారత్లో దాడులకు ప్రణాళికలు వేయాల ని ప్రోత్సహించారని తెలిపారు.

# మావోయిస్టుల అడ్డాలో భద్రతాదళాల పాగా

## కర్రెగుట్ట కొండల్లో కొత్త క్యాంపు

## ఫార్వర్డ్ ఆపరేషన్లకు బేస్‌గా ఉపయోగపడుతుందని ఆలోచన

**బీజాపూర్/సుక్మా, నవంబరు 23:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట కొండల్లో భద్రతాదళాలు కొత్త క్యాంపును ఏర్పాటు చేసుకున్నాయి. దట్టమైన అడవులతో కూడిన ఈ ప్రాంతాన్ని ఒకప్పుడు మావోయిస్టు సీనియర్లకు సురక్షితమైన స్థావరంగా భావించేవారు. అయితే, మావోయిస్టుల నిర్మూలనలో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్-మే నెలల్లో కర్రెగుట్ట కొండల చుట్టూ ఉన్న దట్టమైన అడవుల్లో కేంద్ర, రాష్ట్ర భద్రతాదళాలు 21 రోజుల సమగ్ర ఆపరేషన్‌ను నిర్వహించి 31 మంది నక్సల్స్‌ను అంతమొందించాయి. భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలనూ స్వాధీనం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో బీజాపూర్ జిల్లాలోని ఉసూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న తాడ్పాలా గ్రామ సమీపంలో ఈ నెల 4న భద్రతాదళాలు 'సురక్షా ఏవం జన్ సువిధ క్యాంపు'ను ఏర్పాటు చేసినట్టు ఒక అధికారి ఆదివారం వెల్లడించారు. సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలకు చెందిన 196, 205 బెటాలియన్లకు ఈ క్యాంపు ఎఫ్‌వోబీ(ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్)గా ఉపయోగపడనుందన్నారు.




# రాహుల్‌కు సారథ్య పగ్గాలు..

## సఫారీలతో వన్డేలకు భారత్

### తిలక్‌వర్మ, గైక్వాడ్‌కు చోటు

ముంబై : స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఈనెల 30 నుంచి మొదలుకాబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు గాను భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సారథిగా వ్యవహరించనున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడగాయంతో రెండో టెస్టుతో పాటు వన్డేలకూ దూరమవడంతో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. ఈ సిరీస్‌కు తాత్కాలిక సారథిగా రాహుల్‌ను నియమించింది.

వన్డేల్లో మాత్రమే ఆడుతున్న స్టార్ బ్యాటింగ్ ద్వయం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వగా హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మతో పాటు ఇటీవల దక్షిణాఫ్రికా 'ఏ' సిరీస్‌లో రాణించిన రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజాకు జట్టులో చోటు దక్కింది. అక్షర్ పటేల్, మహ్మద్ సిరాజ్ తమ స్థానాలను కోల్పోయారు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ పేస్ బాధ్యతలు మోయనున్నారు.

భారత జట్టు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషభ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధృవ్ జురెల్



# ఆస్ట్రేలియన్ చాంప్ లక్ష్యసేన్..
# ఫైనల్లో అద్భుత విజయం

### టైటిల్ కరువుకు ఫుల్‌స్టాప్

సిడ్నీ: భారత యువ షట్లర్ లక్ష్యసేన్ ఈ సీజన్‌లో తొలి టైటిల్‌తో మెరిశాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 21-15, 21-11తో యుశి తనాక (జపాన్)పై అద్భుత విజయం సాధించాడు. 38 నిమిషాల్లోనే ముగిసిన తుది పోరులో 26 ఏండ్ల సేన్ వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేశాడు. తద్వారా టైటిల్ కరువుకు ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయంతో చెక్ పెట్టాడు. ఇక ఫైనల్ పోరు విషయానికొస్తే ప్రపంచ నంబర్26 షట్లర్ యుశి తనాకపై సేన్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మ్యాచ్‌పై పట్టు నిలుపుకుంటూ కచ్చితమైన ప్లేస్‌మెంట్స్‌తో షాట్లు కొట్టడం ఈ యువ షట్లర్‌కు బాగా కలిసొచ్చింది.

**తొలి గేమ్‌లో 6-3తో ఆధిక్యం కనబరిచిన సేన్..**

ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతూ కీలక పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్ దూకుడును కీలకమైన రెండో గేమ్‌లోనూ కొనసాగిస్తూ డ్రాప్‌షాట్లు, నెట్‌గేమ్‌తో అలవోకగా కైవసం చేసుకుని విజేతగా నిలిచాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత స్పందిస్తూ 'ఈ సీజన్‌లో చాలా ఎత్తుపల్లాలు చూశాను. ఓవైపు గాయాలకు తోడు సరైన ఫలితాలు రాక నిరాశ ఎదురైనా ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. విజయంతో సీజన్‌ను ముగించడం చాలా సంతోషంగా ఉంది' అని అన్నాడు.

# ఫైనల్‌కు భారత కబడ్డీ జట్టు

**ఢాకా :** మహిళల కబడ్డీ ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్టు.. వరుసగా రెండోసారి ఈ టోర్నీ ఫైనల్స్‌కు ప్రవేశించింది. ఢాకా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీ తొలి సెమీస్‌లో భారత్.. 33-21తో ఇరాన్‌ను చిత్తుచేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. గ్రూప్ స్టేజ్‌లో అపజయమన్నదే లేకుండా ఆడిన భారత అమ్మాయిలు.. నాకౌట్ దశలోనూ అదే ఆటతీరుతో ఇరాన్‌ను ఇంటికి పంపించారు.

# భారత బౌలర్ల వైఫల్యం..
# సఫారీల భారీ స్కోరు

### ముత్తుస్వామి సంచలన శతకం
### యాన్సెన్ జోరు
### తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 489



**గువాహటి :** తొలి టెస్టుకు పూర్తి భిన్నంగా సాగుతున్న రెండో టెస్టులో పర్యాటక దక్షిణాఫ్రికా రెండో రోజే మెరుగైన స్థితిలో నిలిచింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన గువాహటి పిచ్‌పై రెండో రోజు భారత బౌలర్లు తేలిపోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో సఫారీ జట్టు 489 పరుగుల భారీ స్కోరు సాధించింది. లోయరార్డర్ బ్యాటర్లు సెనురన్ ముత్తుస్వామి (206 బంతుల్లో 109, 10 ఫోర్లు, 2 సిక్సులు), మార్కో యాన్సెన్ (91 బంతుల్లో 93, 6 ఫోర్లు, 7 సిక్సులు) రాణించడంతో ఆ జట్టు రెండో రోజూ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. లోయరార్డర్ బ్యాటర్లు ఆ జట్టుకు రెండో రోజు ఏకంగా 242 పరుగులు జతచేయడం విశేషం. ఇక బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. వికెట్లేమీ నష్టపోకుండా 9 పరుగులు చేసింది. యశస్వీ (7బి), రాహుల్ (2బి) క్రీజులో ఉన్నారు. మరో మూడు రోజులు మిగిలున్న ఈ మ్యా చ్‌లో సోమవారం ఆట కీలకం కానుంది.

**సెనురన్.. అదిరెన్**

రెండో రోజు ఆటలో ప్రధాన ఆకర్షణ భారత సంతతి దక్షిణాఫ్రికా బౌలింగ్ ఆల్‌రౌండర్ సెనురన్‌దే. తన వ్యక్తిగత స్కోరు (25)తో రెండో రోజు ఆటను ఆరంభించిన అతడు.. సౌతాఫ్రికా చేతినుంచి ఈ టెస్టు జారిపోకుండా ఉండే చిరస్మరణీయ ఇన్నింగ్స్‌ను ఆడాడు. కైల్ వెరీన్ (122 బంతుల్లో 45, 5 ఫోర్లు), యాన్సెన్‌తో కలిసి అతడు భారత బౌలర్ల సహనానికి తీవ్ర పరీక్ష పెట్టాడు. తొలి గంటలో సెనురన్, వెరీన్ ద్వయం నిలకడగా ఆడి సఫారీల స్కోరును 300 దాటించింది. బుమ్రా, సిరాజ్, సుందర్, జడేజా, కుల్దీప్.. ఇలా బౌలర్లు మారినా భారత్‌కు వికెట్లు మాత్రం దక్కలేదు. ఈ క్రమంలోనే సెనురన్ 121 బంతుల్లో తన అర్ధ శతకాన్ని పూర్తిచేసుకున్నాడు. 316/6తో టీ విరామానికి వెళ్లొచ్చిన ఈ జోడీని ఎట్టకేలకు జడేజా విడదీశాడు. జడ్డూ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయిన వెరీన్.. స్టంపౌట్‌గా వెనుదిరగడంతో 88 పరుగుల 7వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఈ జోడీ నిష్క్రమించినా భారత్‌కు యాన్సెన్ రూపంలో మరో ప్రమాదం తప్పలేదు. యాన్సెన్, ముత్తుస్వామి జోడీ జోరుగా ఆడటంతో ఆ జట్టు 400 పరుగుల మార్కును దాటేసింది. యాన్సెన్ సిక్సర్ల మీద సిక్సర్లు బాదగా కుల్దీప్ ఓవర్లో 6,4తో సెనురన్ శతకానికి చేరువయ్యాడు. సిరాజ్ ఓవర్లో స్వీపర్ కవర్ దిశగా రెండు రన్స్ తీసి తన కెరీర్‌లో తొలి శతకాన్ని నమోదుచేశాడు. ఇదే జోరులో యాన్సెన్ 53 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తిచేయడంతో సఫారీ జట్టు లంచ్‌కు వెళ్లింది.

**యాన్సెన్ బాదుడు**

లంచ్ విరామం తర్వాత రెండో ఓవర్లోనే ముత్తుస్వామిని సిరాజ్ ఔట్ చేయడంతో టీమ్‌ఇండియా ఊపిరి పీల్చుకుంది. ముత్తుస్వామి, యాన్సెన్ జోడీ 8వ వికెట్‌కు 106 బంతుల్లోనే 97 రన్స్ జోడించడం విశేషం. ముత్తుస్వామి నిష్క్రమించిన ఆనందమూ భారత్‌కు ఎక్కువసేపు నిలువలేదు. జడ్డూ ఓవర్లో రెండు సిక్సులు కొట్టిన యాన్సెన్.. సిరాజ్ ఓవర్లోనూ 4,6తో స్కోరుబోర్డును 450 దాటించాడు. హర్మర్ (5)ను బుమ్రా బౌల్డ్ చేయగా సెంచరీకి ఏడు పరుగుల దూరంలో ఉండగా యాన్సెన్‌ను కుల్దీప్ బౌల్డ్ చేయడంతో ఆ జట్టు ఇన్నింగ్స్‌కు తెరపడింది. తొలి ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి జట్టు 480o కంటే ఎక్కువ స్కోరు చేసినా భారత జట్టు టెస్టు మ్యాచ్‌ను గెలుచుకున్న సందర్భం ఒకసారి (2003 అడిలైడ్‌లో ఆస్ట్రేలియాపై) మాత్రమే! భారత్‌తో టెస్టుల్లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీ చేసిన దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ముత్తుస్వామిది మూడో (గతంలో డికాక్, క్లూసెనర్) స్థానం.

**సంక్షిప్త స్కోర్లు**

దక్షిణాఫ్రికా ఫస్ట్ ఇన్నింగ్స్: 151.1 ఓవర్లలో 489 ఆలౌట్ (ముత్తుస్వామి 109, యాన్సెన్ 93, కుల్దీప్ 4/115, బుమ్రా 2/75)బీ భారత్ ఫస్ట్ ఇన్నింగ్స్: 6.1 ఓవర్లలో 9/0

# మంధాన,ముచ్చల్ వివాహం వాయిదా

### తండ్రికి అనారోగ్యం



సాంగ్లీ (మహారాష్ట్ర) : భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదాపడింది. ఆమె తండ్రి శ్రీనివాస్ మంధాన ఆదివారం అనారోగ్యానికి గురవడంతో పెండ్లిని నిరవధికంగా వాయిదా వేసినట్టు ఆమె మేనేజర్ తెలిపారు. ఆదివారం స్మృతి-పలాశ్ వివాహం జరగాల్సి ఉండగా ఉదయం ఆమె తండ్రికి గుండెపోటు రావడంతో ఆయనను హుటాహుటిన స్థానికంగా ఉన్న దవాఖానాకు తరలించారు. అయితే ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపిన స్మృతి మేనేజర్.. తండ్రి పూర్తిస్థాయిలో కోలుకునేదాకా ఆమె తన వివాహాన్ని వాయిదావేయాలని నిర్ణయించుకున్నట్టు మీడియాకు వెల్లడించాడు.

# అభినవ్‌కు పసిడి



టోక్యో : డెఫ్లింపిక్స్‌లో భారత షూటర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. టోక్యోలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో భారత షూటర్ అభినవ్ దేశ్వాల్ పసిడి గెలిచాడు. ఫైనల్‌లో అతడు 50కి గాను 44 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానంలో నిలిచాడు. దక్షిణకొరియా షూటర్ లీ సియాంగ్ (43) రజతం సాధించాడు. ఈ టోర్నీలో అభినవ్‌కు ఇది మూడో పతకం కాగా వ్యక్తిగత ఈవెంట్ల (అంతకుముందు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లోనూ)లో రెండోవది. ఇప్పటిదాకా షూటర్లు 7 స్వర్ణాలు, 6 రజతాలు, 3 కాంస్యాల (మొత్తంగా 16 పతకాలు)తో సత్తాచాటారు. షూటర్ల స్ఫూర్తితో ఇద్దరు రెజ్లర్లు (అమిత్ కృష్ణన్, సుమిత్ దహియా) సైతం ఫైనల్స్‌కు చేరి కనీసం రజతాలు ఖాయం చేయగా ఘన్‌శ్యామ్ కాంస్య పోరులో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు.

# అంధుల టీ20 ప్రపంచకప్ విజేత భారత్

### ఫైనల్‌లో నేపాల్‌పై ఘనవిజయం




కొలంబో : అరంగేట్ర అంధుల మహిళా టీ20 ప్రపంచకప్ విజేతగా భారత జట్టు నిలిచింది. కొలంబో ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత అమ్మాయిలు.. ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని సొంతం చేసుకుని చరిత్ర సృష్టించారు. ఫైనల్‌లో నేపాల్‌ను 114/5కే నియంత్రించిన మన అమ్మాయిలు.. ఛేదనను 12 ఓవర్లకే (117/3) పూర్తిచేసి టైటిల్‌ను దక్కించుకున్నారు. ఫూలా సరెన్ (27 బంతుల్లో 44) రాణించింది. ఈ టోర్నీ సెమీస్‌లో భారత జట్టు.. ఆసీస్‌ను చిత్తుచేయగా పాకిస్థాన్‌ను ఓడించిన నేపాల్ ఫైనల్ చేరింది.

మానేరు **జనత**
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 24 నవంబర్ 2025




# మెగాస్టార్‌తో మొదలైన 'స్పిరిట్'

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'స్పిరిట్'సినిమా ఎట్టకేలకు పట్టాలెక్కింది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సెన్సేషనల్ సినిమాలతో ఇండియన్ సినిమాను షేక్ చేసిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా, బాక్సాఫీస్ కింగ్ ప్రభాస్‌తో చేతులు కలపడంతో ఈ సినిమాపై అంచనాలు హై లెవెల్ కు చేరుకున్నాయి. నేడు హైదరాబాద్‌లో ఈ సినిమా ముహూర్తపు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, సినిమా యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మెగాస్టార్ చిరంజీవికి సందీప్ రెడ్డి వంగా డై హార్డ్ ఫ్యాన్ అని అందరికి తెలిసిన విషయమే. ఇక 'స్పిరిట్' ఓపెనింగ్ సెరిమనీకి చిరంజీవి రావడంతో ఆ వేడుకకు మరింత కళ వచ్చింది. అయితే ప్రభాస్ లుక్ ని ఎక్కడ రివిల్ చేయకుండా చిరుతో షేక్ హ్యాండ్ ఇచ్చిన ఫోటోలు మాత్రమే వదిలారు. ఇప్పుడు ఆ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే, ఈ వేడుకలో నిర్మాత భూషణ్ కుమార్, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా, హీరోయిన్ తృప్తి దిమ్రి తదితరులు పాల్గొన్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారిగా ఒక సీరియస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. "నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది" అంటూ ప్రభాస్ బర్త్‌డే నాడు రిలీజ్ చేసిన ఆడియో గ్లింప్స్ ఇప్పటికే సినిమా థీమ్‌పై ఒక క్లారిటీ ఇచ్చింది. సందీప్ రెడ్డి వంగా మార్క్ యాక్షన్, ప్రభాస్ కటౌట్ కలిస్తే స్క్రీన్ మీద ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ సినిమాను తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడతో పాటు చైనీస్, కొరియన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లోనూ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. 'యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిన తృప్తి దిమ్రి ఈ సినిమాలో ప్రభాస్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఇందులో విలన్‌గా కనిపించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఆ విషయంలో ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.



## వృషకర్మ: నాగచైతన్య హై వోల్టేజ్ లుక్

యువసామ్రాట్ నాగ చైతన్య అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న %చీజ%24 సినిమా టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది. చైతు పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు వృషకర్మ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. అది కూడా సూపర్ స్టార్ మహేష్ బాబు ద్వారా రివిల్ చేశారు. సోషల్ మీడియాలో మహేష్ నాగచైతన్యకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ లుక్ చాలా సాలీడ్ గా ఉందని కొనియాడారు. మిస్టరీ థ్రిల్లర్ జానర్‌కు తగ్గట్టుగా, ఈ టైటిల్ సినిమా రేంజ్ ను పెంచేలా ఉంది. ఈ అనౌన్స్‌మెంట్ తో చైతు కెరీర్ లో కొత్త ఛాప్టర్ మొదలైందని చెప్పవచ్చు. వృషకర్మ ఫస్ట్ లుక్‌లో నాగ చైతన్య లుక్ హై వోల్టేజ్ అనేలా ఉందని కామెంట్స్ వస్తున్నాయి. మొన్నటి వరకు లవర్ బాయ్‌గా కనిపించిన చైతు, ఇప్పుడు కండలు తిరిగిన శరీరంతో చాలా ఇంటెన్స్‌గా కనిపిస్తున్నారు. అతని కళ్లలో కనిపించిన కసి, నిర్ణయం చూస్తుంటే.. ఈ పాత్ర కోసం ఎంత హోమ్ వర్క్ చేశారో అర్థమవుతోంది. ఈ లుక్ చైతు కెరీర్ లోనే బెస్ట్ ట్రాన్స్‌ఫార్మేషన్ అని చెప్పవచ్చు. దర్శకుడు కార్తీక్ దండు తన టాలెంట్‌ను మరోసారి ప్రూవ్ చేసుకుంటున్నారు. మిస్టిక్ కథాంశంను నేటి హై ఆక్టేన్ యాక్షన్ తో మిక్స్ చేసే స్టైల్ కార్తీక్ దండుకు ఉంది. వృషకర్మ టైటిల్ కూడా అదే మిస్టీరియస్ థీమ్‌ను రిఫ్లెక్ట్ చేస్తుంది. సుకుమార్ రైటింగ్స్ అండతో బీవీఎస్ఎన్ ప్రసాద్ భారీ బడ్జెట్‌తో నిర్మించడం ఈ సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. మీనాక్షి చౌదరి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. అతని రస్టిక్ టోన్ మ్యూజిక్ ఈ మైథికల్ జానర్‌కు పెద్ద ప్లస్ అవుతుంది. సినిమా కోసం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్ ప్రొడక్షన్ వాల్యూస్ ఎంత గొప్పగా ఉన్నాయో చూపిస్తున్నాయి. చైతు ఫిజికల్ ట్రైనింగ్, యాక్షన్ అడ్వెంచర్ సీన్స్ కోసం టీమ్ చాలా కష్టపడుతోంది. ఈ హై ఎనర్జీ ఇంటెన్స్ ఫైట్స్ సినిమాకు బిగ్ హైలైట్ అయ్యే అవకాశం ఉంది. మొత్తానికి నాగ చైతన్యకు వృషకర్మ ఒక గేమ్ ఛేంజర్ లాంటిదని చెప్పవచ్చు. ఇప్పటికే తండేల్ సినిమాతో మాస్ ఆడియెన్స్ కు మరింత దగ్గరయ్యాడు. ఇప్పుడు యాక్షన్ స్టార్ గా మరో లెవెల్ కు వెళ్లే ఛాన్స్ వచ్చింది. ఇక ఈ పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ తో ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో సక్సెస్ సాధిస్తుందని ఫ్యాన్స్ గట్టి నమ్మకంతో ఉన్నారు.



# నువ్వు అత్యుత్తమ రాముడివి.. భాగ్యశ్రీ గుట్టు తెలిసిపోయే!



రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ -ఆంధ్ర కింగ్ తాలూకాతో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ & మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా మేకర్స్ వైజాగ్ లో మ్యూజిక్ కాన్సర్ట్ నిర్వహించారు. ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్ లో రామ్ మైండ్ బ్లోయింగ్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ అందరినీ మెస్మరైజ్ చేసింది. కాన్సర్ట్ లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మాట్లాడుతూ.. నా కెరీర్ లో గర్వపడే సినిమా ఆంధ్ర కింగ్ తాలూకా. ఈ సినిమా ఇంత బ్యూటిఫుల్ గా రావడానికి చాలా మంది కష్టం ఉంది. దర్శకనిర్మాతలు, సాంకేతిక నిపుణులు చాలా శ్రమించారని, మనసు పెట్టి పని చేసారని రామ్ అన్నారు. ఇక భాగ్యశ్రీ భోర్సేపై రామ్ ప్రశంసల వర్షం కురిపించాడు. తెలుగు ఇండస్ట్రీకి చాలా రోజుల తర్వాత గ్లామర్ తో పాటు మంచి పర్ఫార్మ్ చేసే హీరోయిన్ భాగ్యశ్రీ వచ్చింది. ఇటీవల వచ్చిన సినిమాలో కూడా అతను అద్భుతమైన పర్ఫామెన్స్ ఇచ్చింది.. అని ప్రశంసించాడు. ఇదే వేదికపై హీరోయిన్ భాగ్యశ్రీ తెలుగులో మాట్లాడుతూ అందరి హృదయాలను గెలుచుకుంది. తెలుగు నేర్చుకుని మరీ భాగ్యశ్రీ ఎంతో పోయెటిక్ వర్డింగ్ తో మాట్లాడి కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెట్టింది. ముఖ్యంగా భాగ్య శ్రీ రామ్ పై తన ప్రేమను చాటుకుంది. భాగ్య శ్రీ మాట్లాడుతూ హలో వైజాగ్. ఈవెంట్ కి వచ్చినా అందరికీ థాంక్యూ. నా చిన్ని గుండెలో చాలా ఆశలతో ఇక్కడికి వచ్చాను. మీ అందరి అభిమానానికి ధన్యవాదాలు. రామ్ గారు అభిమానుల్ని ఎంతగానో ప్రేమించే హీరో. ఆయన కింగ్ ఆఫ్ హార్ట్స్. మీ అందరి ప్రేమకు ఆయన అర్హులు. నవంబర్ 27న అందరూ కూడా ఈ సినిమాని చూడాలని కోరుతున్నాను అని అన్నారు. రామ్ ని ఉద్దేశించి మాట్లాడుతూ .. నువ్వు అత్యుత్తమ రాముడివి. నీ విజయం లేదా వైఫల్యం ఎలా ఉన్నా, నువ్వు ఉన్నత స్థానంలో ఉన్నా లేకపోయినా మేము నిన్ను ప్రేమిస్తున్నాము! అని కూడా భాగ్యశ్రీ అంది. నిజానికి ఈ అందాల భరిణె మనసులోని మాటలు అభిమానులను ఆశ్చర్యపరిచాయి. భాగ్యశ్రీ రాముడి గురించి ఎందుకు అంత భావోద్వేగంగా మాట్లాడిందో ఆశ్చర్యంగా ఉంది. ఆమె ప్రసంగం వింటూ రామ్ కూడా షాక్ అయ్యాడు. ఈ వేడుకలో మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ మార్విన్ మాట్లాడుతూ.. మాకు ఇంత మంచి గ్రాండ్ వెల్కమ్ చెప్పినా తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ అవకాశం ఇచ్చిన మైత్రి మూవీ మేకర్స్ కి ధన్యవాదాలు. డైరెక్టర్ మహేష్ అద్భుతమైన సినిమా తీశారు. ఉపేంద్ర గారికి మేము పెద్ద ఫ్యాన్స్. ఆయనతో వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాము. ఈ మ్యూజిక్ ఇంత అద్భుత అద్భుతంగా రావడానికి కారణం రామ్ గారు. ఆయన మాకు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేము. ఆయన ఇచ్చిన ఎనర్జీ అద్భుతం. ఆయన ఎనర్జీ వల్లే సాంగ్స్ ఇంత అద్భుతంగా వచ్చాయి. నవంబర్ 27న తప్పకుండా ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.. అని అన్నారు.



## లైగర్ భామ హాట్ లుక్ వైరల్

విజయ్ దేవరకొండ సరసన -లైగర్- చిత్రంలో నటించింది అనన్య పాండే. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ ఫలితం అందుకుంది. ఆ తర్వాత పాండే గాళ్ మరోసారి తెలుగు సినిమా మాటెత్తలేదు. అయినా బాలీవుడ్ లో మాత్రం వరుస చిత్రాలతో కెరీర్ పరంగా బిజీగా ఉంది. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ సరసనతు మేరీ మై తేరా మై తేరా తు మేరీ అనే చిత్రంలో నటిస్తోంది. తాజాగా కార్తీక్ ఆర్యన్ 35వ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టీజర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేసింది చిత్రబృందం. ఈ టీజర్‌లో అనన్య - కార్తీక్ కెమిస్ట్రీని అభిమానులు ఆస్వాధిస్తున్నారు. ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లో చాలా ప్రత్యేకమైన ప్రేమకథగా అభివర్ణిస్తున్నారు. టీజర్‌లో కార్తీక్ ఆర్యన్ అద్భుతమైన ఎంట్రీ ఇచ్చాడు. మొదటి సన్నివేశంలోనే అతను షర్ట్ లేకుండా కనిపించాడు. అనన్య కూడా బీచ్ లుక్‌లో కనిపించింది. ఆ తర్వాత పాత్రల మధ్య వాగ్యుద్ధం ప్రారంభమవుతుంది. ఇద్దరికీ ప్రేమపై భిన్నమైన దృక్పథాలు ఉంటాయి. కాబట్టి ఈ సంఘర్షణ సినిమా ఆద్యంతం రక్తి కట్టిస్తుంది. ఈ చిత్రంలో కార్తీక్ రే అనే నిర్లక్ష్య యువకుడి పాత్రను పోషిస్తుండగా, ఆధునిక హుక్‌అప్ సంస్కృతిలో 90ల నాటి ప్రేమకథ కోసం వెతుకుతున్న రూమి పాత్రను అనన్య పోషిస్తుంది. అదంతా అటుంచితే ఈ మూవీ నుంచి అనన్య కొత్త లుక్ ఒకటి ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. ఓ బిట్ సాంగ్ లో అనన్య ఎరుపు రంగు ఇన్నర్ ధరించి వెదర్ ని హీటెక్కించింది. అనన్య వేడెక్కించే ఒంపుసొంపులను ఈ లుక్ మరింతగా ఎలివేట్ చేసింది. సన్నజాజి తీగలా తీరైన రూపంతో మెరిసిపోయే అనన్య నెవ్వర్ బిఫోర్ లుక్ ఇది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ యువతరం వాట్సాపుల్లో వైరల్ గా మారుతోంది.

# గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ

**మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వ ప్రాధాన్యం**

**హుస్నాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో మహిళలకు ప్రత్యేక యూనిట్లు**

**గౌరవెల్లి అడ్డంకులు తొలగాయి..**

**హుస్నాబాద్ సస్యశ్యామలం చేస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



హుస్నాబాద్,జనత న్యూస్: ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మంది మహిళలకు 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆడపడుచులకు స్వయంగా బొట్టు పెట్టి, ప్రభుత్వం అందిస్తున్న చీరలను సోదరుడిలా అంకితం చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు మహిళా సంఘాల ద్వారా ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సారెను అందిస్తుండటంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పంపిణీ చేసిన చీరల కంటే ప్రస్తుతం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలు నాణ్యంగా, బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం జరిగిన సభల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయని ప్రకటించారు. త్వరలోనే కాలువల తవ్వకాలకు శ్రీకారం చుడతామని, ఇందుకోసం భూసేకరణకు రైతులు మద్దతు తెలపాలని కోరారు. ప్రాజెక్టు పూర్తయితే హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా శక్తి బజార్ ఏర్పాటు**

మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద శిల్పారామం తరహాలో 10 ఎకరాల విస్తీర్ణంలో 'మహిళా శక్తి బజార్' ఏర్పాటు చేస్తామని, ఇక్కడ అన్ని రకాల వస్తువులను విక్రయించుకునేందుకు మహిళలకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో కూడా మహిళా సంఘాల ద్వారా ప్రత్యేక యూనిట్లు పెట్టుకునేందుకు అవకాశాలు కల్పిస్తామన్నారు.



**కోటి మంది మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం**

ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమేనని మంత్రి ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇందుకోసం మహిళలకు మహిళా క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్, సేరికల్చర్, హార్టికల్చర్ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

**సంక్షేమం, ఆరోగ్యానికి పెద్దపీట**

గత పదేళ్ల ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రజలు దొడ్డు బియ్యం తినే పరిస్థితి ఉండేదని విమర్శించారు. తమ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు సన్న బియ్యాన్ని అందిస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.

**వైద్య, విద్య రంగాలపై దృష్టి**

హుస్నాబాద్‌లోని ఏడు మండలాలను ఏడు మెడికల్ కాలేజీల ద్వారా దత్తత తీసుకుని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంఎన్జీ, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రుల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కరీంనగర్ లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు తమ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే ఉన్నత స్థాయిలో ఉన్నాయని సర్వేలో తేలిందని తెలిపారు.ఇతర హామీలు

నియోజకవర్గంలో తొలిదశలో మంజూరైన 3500 ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తవుతున్నాయని, త్వరలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని మండలాల్లో మండల సమైక్యలకు, గ్రామ సమైక్యలకు స్థలాలు సేకరించి భవన నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్‌లు ఏర్పాటు చేసి హుస్నాబాద్‌ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మారుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు హైమవతి, పమేలా సత్పతి, స్నేహ శబరిష్‌తో పాటు అడిషనల్ కలెక్టర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సింగరాయ జాతరకు భారీ ఏర్పాట్లు: బందోబస్తు ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

హుస్నాబాద్,జనత న్యూస్:చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ ప్రతాప సింగరాయ లక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులు నేడు సమీక్ష నిర్వహించారు.

హుస్నాబాద్ ఏసీపి సదానందం , హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండ్ర శ్రీనివాస్, కోహెడ ఎస్సై గారు బందోబస్తు ప్రణాళికలో భాగంగా కోహెడ మండలంలోని కూరెళ్ల, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామాలకు మధ్య ఉన్న గుట్ట పరిసరాలను సందర్శించారు. కొండ గుహలో కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణపై అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలన జరిపింది.ప్రతి ఏటా మాఘ శుద్ధ అమావాస్య రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కేవలం ఒక్కరోజు మాత్రమే జరిగే ఈ జాతరకు స్థానికులతో పాటు మహారాష్ట్రలోని పూణే, సోలాపూర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏకదిన జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.కాకతీయుల కాలంలో, అంటే 11 నుంచి 13వ శతాబ్దం మధ్యలో, సింగరాయ అనే ఇంజనీరు ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం కోసం వచ్చి, ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించి కొలువుదీరినట్లు చరిత్రకారులు వెల్లడించారు. స్వామివారిని దర్శించుకుంటే ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతేగాక, పశ్చిమ దిశగా ప్రవహించే మోయతుమ్మెద వాగు పవిత్ర జలాల్లో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు నయమవుతాయని భక్తుల నమ్మకం. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఒక్కరోజు ముందే బంధువుల ఇళ్లకు చేరుకుని, ఉదయాన్నే అందరూ కలిసి సింగరాయ జాతరకు బయలుదేరడం ఇక్కడ ఆనవాయితీ.





# విశ్వగురు స్థానంలో భారత్

**గడపగడపకు 'గృహ సంపర్క్' సందేశం**

**సుందరగిరి ఉప మండలంలో ఉత్సాహంగా ప్రారంభమైన కార్యక్రమం**



చిగురుమామిడి,జనత న్యూస్:సమాజ పరివర్తన మహాయజ్ఞాన్ని గత శతాబ్దకాలంగా నిరంతరాయంగా కొనసాగిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్ఫూర్తితో, యావత్ దేశాన్ని మళ్ళీ 'విశ్వగురు' స్థానంలో నిలపడానికి సంకల్పించిన 'గృహ సంపర్క్ అభియాన్' దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా, ఈ మహత్తర జాతీయ కార్యంలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ఇంటింటికీ కరపత్రాలు, డోర్ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దలు రూపొందించారు.సంఘటిత సమాజం ద్వారా దేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు శాశ్వత పరిష్కారాలను కనుగొనడం, కాలానుగుణంగా సామాజిక వ్యవస్థలను బలోపేతం చేయడం సంఘ్ కార్యంలో అంతర్లీనమై ఉంది. ఈ బృహత్ కార్యానికి సంస్థ ఒక్కటే సరిపోదని, సజ్జనశక్తి అంతా భేదాభిప్రాయాలను వీడి, పరస్పర సమన్వయ సహకారాలతో ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చింది.మాతృమూర్తులు, సోదర సోదరీమణులు తమ తమ ఆసక్తి, సామర్థ్యాలను బట్టి ఈ జాతీయ నిర్మాణంలో సముచిత పాత్ర పోషించాలని ఆకాంక్షించింది.సుందరగిరిలో దేవాలయ పూజతో శ్రీకారం తదనుగుణంగా, దేశవ్యాప్తంగా ప్రారంభమైన గృహ సంపర్క్ అభియాన్ నిన్నటి రోజున విస్తృత స్థాయిలో ముందుకు సాగింది. సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఈరోజు ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం, ఉప మండలంలోని ఐదు ప్రధాన గ్రామాలతో పాటు మిగితా పల్లెల్లో డోర్ టూ డోర్ కరపత్రం, డోర్ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ మహోత్తరమైన కార్యంలో ప్రజలు, దేశభక్తులు, హిందూ బంధువులు అందరూ భాగస్వాములు కాగలరని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పైడిపెల్లి శ్రీనివాస్, పెండ్యం కిసాన్, గిరావేణి పోచయ్య, కాసావేణి రమేష్, మేడబోయిన శరత్, బొల్లబత్తిని రాజు, దేవేందర్, భాస్కర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అటకెక్కిన రాజీవ్ యువ వికాసం

**ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్.**



జనత న్యూస్ బెజ్జంకి : అధికారంలోకి వచ్చిన తొలినాలలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకురావడంతో , అర్హత కలిగిన యువత ఆన్లైన్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు పూర్తవుతున్న, ఆ పథకం గురించి ప్రభుత్వం పట్టించుకుంట లేదని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువత పట్ల తన నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తూనే ఉందని, ఉపాధి అవకాశాలను అటుకెక్కించడమే కాకుండా, ఇస్తానన్న ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా, యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యువత అప్లై చేసుకున్న రాజీవ్ వికాసం పథకాన్ని కొనసాగిస్తూ ఉపాధి మార్గాలను మెరుగుపరచాలని, ఉద్యోగ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రొడ్డ చరణ్, అంతటి రాకేష్, కట్కూరి నరేష్, అంతటి నరేష్, లడే నరేష్, సంగెం కృష్ణ, ఏల రవి, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాంగ్రెస్ నాయకులు పులి రమేష్ గౌడ్.**



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ వారు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని, గ్రామస్తులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకున్నారని ఉచిత వైద్య శిరములో రక్త, మూత్ర పరీక్షలతో పాటు, నేత్ర, గుండె సంబంధిత పరీక్షలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.

# గంజాయి నేరస్తుల అరెస్ట్




జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్ర పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు నేరస్తులు ముత్తన్నపేట గ్రామానికి చెందిన కనగండ్ల అజయ్, ఇల్లంతకుంట మండలం సోమారు పేట గ్రామానికి చెందిన తడకపల్లి శేఖర్ ను ఆదివారం అదుపులోకి తీసుకొని, వారి నేరచరిత్రను నిర్ధారణ చేసిన అనంతరం సిద్దిపేట రూరల్ సిఐ ఎం.శ్రీనివాస్, రాజగోపాల్పేట ఎస్సై వివేక్, చిన్నకోడూరు ఎస్సై సైఫ్ పరిశోధనలో ఇద్దరు నేరస్తులను జ్యూడిషియల్ రిమాండ్ కోసం పంపించినట్లు బెజ్జంకి ఏఎస్ఐ శంకర్రావు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివిధ గ్రామాల ప్రజలకు ఆయా గ్రామాలలో గంజాయి క్రయవిక్రయాలు జరిగినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గుప్తంగా ఉంచడం జరుగుతుందని సూచించారు.

# నూతన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



కరీంనగర్,జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా పనిచేసిన మేడిపల్లి సత్యం అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది, ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా నియోజకవర్గ కార్యకర్తల కష్టసుఖాలను పంచుకోవడంలో ముందుంటున్నాడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో ఈరోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వారి వెంట డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, కోల ప్రభాకర్, బైరిశెట్టి సంపత్, కుంభాల రాజకుమార్, దొంతి గోపి ఉన్నారు.

# చీరల పంపిణీలో చురుగ్గా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



జనత న్యూస్ బెజ్జంకి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పేరిట ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది, ఈ పథకాన్ని మండల కేంద్రంలో శనివారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ ప్రసంగంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని ఇందిరమ్మ కమిటీలతో పాటు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని ఆదేశించడంతో, ఆదివారం మండల వ్యాప్తంగా వడ్లూరు, బేగంపేట్, తలారు వానిపల్లి, గూడెం, లక్ష్మీపూర్, తోట పల్లి, బెజ్జంకి, గుండారం, చిలాపూర్, దాచారం, గుగ్గిళ్ళ, గాగిల్లాపూర్ తదితర గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ యొక్క పనితీరును మహిళల పట్ల వారు చూపుతున్న నిబద్ధతను, మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామక్య సంఘాల సభ్యులు, ఐకెపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన అయ్యప్ప స్వామి



**శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్**

**శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక**

**విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు... కిక్కిరిసిన దేవాలయం...**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.

శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్ర (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు. సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# యాదగిరిగుట్టలో భక్తుల సందడి

**ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం**

**సండే స్వామిని ఖజానాకు రూ.50.49 లక్షల ఆదాయం**



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. రద్దీ కారణంగా కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపాలు కిక్కిరిశాయి. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో.. స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవతో ముగిశాయి. ఆలయంలో నిర్వహించిన స్వామివారి నిత్యకల్యాణం, సుదర్శన నారసింహ హోమం, సువర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.50,49,359 ఆదాయం వచ్చింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.18,00,035, వీఐపీ దర్శన టికెట్ల ద్వారా రూ.8.10 లక్షలు, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.6.50 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.4,07,400 అదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.





EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com